క్లుప్తంగా

విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్ల పంపిణీ


విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఉదయ్‌కిరణ్ మిత్రులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన ఎల్.ఉదయ్‌కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం ఉదయ్‌కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా అతని మిత్రులు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉదయ్‌కిరణ్ మిత్రులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణను అడ్డుకోవాలని వినతి

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో క్రైస్తవుల శ్మశానవాటికను కొందరు అక్రమించుకోవడానికి యత్నిస్తున్నారని, ఆక్రమణను అడ్డుకోవాలని క్రైస్తవులు కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో క్రైస్తవులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

చిలుకూరు : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో రూ.18 వేలు ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాండుయాదవ్, సర్పంచ్ పులగం రవీందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలి


భార్గవ్ దంపతులను సత్కరిస్తున్న గ్రంథాలయం చైర్మన్ రహీం తదితరులు


కోదాడఅర్బన్ : ప్రజలకు ఉత్తమ సేవలు అందించి మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలని గ్రంథాలయం చైర్మన్ షేక్ రహీం అన్నారు. పట్టణంలోని బాపూజీ శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి సివిల్ ఎస్సైగా బాల్తు అజయ్ భార్గవ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం అజయ్ భార్గవ్ దంపతులను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు. నేరేడుచర్ల మండలం పోనుగోడు గ్రామానికి చెందిన భార్గవ్ మునగాల మండలం జగన్నాథపురం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూనే తనకున్న కాస్త సమయంలో ఆహర్నిశలు శ్రమించి ఎస్సైగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ వెంకట్, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ఉపేందర్, సుధాకర్, సత్యనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వాసవీ క్లబ్‌కు బంగారు పతకం


బంగారు పతకం అందుకుంటున్న సతీష్

కోదాడఅర్బన్ : కోదాడ వాసవీక్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉదయాస్తమాన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆదివారం వరంగల్‌లో జరిగిన క్లబ్ కార్యక్రమంలో అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి వాసవీక్లబ్ కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌కు బంగారు పతకాన్ని అందజేశారు. తమకు వెన్నంటి సహకారం అందిస్తున్న గవర్నర్ వంగవీటి గురుమూర్తి, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లకు, దాతలకు సతీష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య


అంజయ్య(ఫైల్)

మునగాల(కోదాడ): అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మునగాల మండల కేంద్రానికి చెందిన అకారపు అంజయ్య(60) కొంత కాలం ఓ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తించాడు.ఇటీవల అంజయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం తెల్లవారుజామున తన ఇంటి ఆవరణలో ఉన్న బాత్‌రూమ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహానికి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మల్సూర్ తెలిపారు.

నత్తనడకన డ్రెయినేజీ పనులు

- కాలువ తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న దుకాణాదారులు, ప్రజలు
- త్వరితగతిన పూర్తి చేయాలని వేడుకోలు


జాన్‌పహాడ్ రోడ్డులో డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్విన కాలువ

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. హుజూర్‌నగర్‌లో ఉప ఎన్నికల అనంతరం జరిగిన అభినందన సభలో సీఎం కేసీఆర్ నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో గత ఏడాది క్రితం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురం, మున్సిపాలిటీ రోడ్డు, జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా డ్రెయినేజీ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. దీంతో రోడ్డు విస్తరణకు అడ్డున్న దుకాణాల భవనాలను కూల్చివేసి రోడ్డు విస్తరణ పనులను చేపట్టారు. అయితే డ్రెయినేజీ నిర్మాణం కోసం దుకాణాల ముందు కాలువ తవ్వి 20 రోజులు అవుతున్నా నేటివరకు అధికారులు అటువైపు చూడడం లేదు. దీంతో దుకాణాదారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ దాటడానికి తడకలు ఏర్పాటు చేసుకుని దాటుతున్నారు. ఎప్పుడు కాలు జారీ కాలువలో పడుతామోనని ఆందోళన చెందుతున్నారు. అయితే కాంట్రాక్టర్ అడపదడప వచ్చి నిర్మాణ పనులు చేపడుతుండటంతో పనులు పూర్తికాక పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు కూడా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు విస్తరణ పనులతో పాటు డ్రెయినేజీ నిర్మాణ పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షాలతో పనులు నిలిచిపోయాయి



రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను కూల్చివేసేందుకు దుకాణాదారులు సహకరించకపోవడంతో పనుల్లో ఆలస్యమైంది. డ్రెయినేజీ నిర్మాణ పనులు మొదలు పెట్టగానే వారం రోజుల పాటు వర్షాలు కురవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. డ్రెయినేజీ పనులను త్వరితగతిన పూర్తిచేస్తాం.

– శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, నేరేడుచర్ల

కాలువ తవ్వడంతో గిరాకీ తగ్గింది



డ్రెయినేజీ నిర్మాణం కోసం కాలువ తవ్వి అలాగే వదిలేయడంతో ఛాయ్ గిరాకీ తగ్గింది. తడకల మీద నడుచుకుంటూ దుకాణం వద్దకు వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణ పనులను పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలి.

– ఎస్‌కే ఖయ్యూం, టీ స్టాల్ నిర్వాహకుడు, నేరేడుచర్ల

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


నర్సింహాపురంలో వరదలతో దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మోతె : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరదలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మోతె మండల పరిధిలోని నర్సింహాపురం, ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి, కూడలి గ్రామాల్లో ఆయన అధికారులతో కలిసి వరదలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తుందని హామీ ఇచ్చారు. పంట నష్టాలను అంచనా వేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల వల్ల రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావు, తహసీల్దార్ ప్రకాష్‌రావు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎస్‌కే పాష, సర్పంచ్ కోటేష్, ఎంపీటీసీలు సంద్ర పద్మమధు, మద్ది మధుసుదన్‌రెడ్డి, నాయకులు రామకోటి, మిక్కిలినేని సతీష్, నాగేష్ రైతులు పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన స్వతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కస్తూరి నర్సయ్యలు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శించారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దొడ్డా సురేష్, నాయకులు వట్టికూటి నాగయ్య, జనార్దన్, శివాజీ నాయక్, పల్లా నర్సిరెడ్డి, కాసాని శ్రీనివాస్, పాషా, గన్న అశోక్, బెల్లంకొండ నాగయ్య ఉన్నారు.

కాసాని కాశయ్యకు నివాళి

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంనకు చెందిన కాసాని కాశయ్య (50) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్.. కాశయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన శ్రీనివాస్, వీరబాబు, రాజుల కృష్ణమూర్తి, రఘు, వీరయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం


మార్కెండేయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలిల ఆరాధ్య దైవం మార్కెండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ శంకరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగినిలను సత్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముశం నర్సింహ, మండల అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, గుర్రం మార్కెండేయ, చెరుకుపల్లి నర్సింహ, రామచంద్రయ్య, గిరి, సైదులు, ఉపేందర్, చంద్రమౌళి, శ్రీనివాస్, శేఖర్, సోమయ్య, సత్యనారాయణ, రమేష్, శ్రీను తదితరులున్నారు.

మహాపడావ్ ధర్నాను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని అమర వీరుల స్మారక భవనంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ ఎదుట కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించే మహా పడావ్ ధర్నాను జయప్రదం చేయాలన్నారు. నాయకులు యాకుబ్, సైదులు, రన్మియా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్టాంప్ డ్యూటీ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలలో భూవివాదాలను పరిష్కరించుకునేందుకు గాను ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ చెల్లించి భూములు క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూములు కొనుగోలు, రిజిస్ట్రేషన్ ద్వారా కాకుండా నోటరీ ద్వారా జరగడంతో అది భూవివాదాలకు దారి తీస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఆయా భూములకు తగిన స్టాంప్ డ్యూటీ చెల్లించి క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీఓ నెం 84 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. క్రమబద్ధీకరణకు మీ– సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూమి నోటరీ పత్రం, లింక్ డాక్యుమెంట్, ఇంటి పన్ను రశీదు, విద్యుత్ బిల్లు, నీటి పన్ను రశీదు ఏదైనా సంబంధిత డాక్యుమెంట్ దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు. 125 గజములలో నిర్మించిన కట్టడములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు ఉంటుందని 125 గజాల నుంచి గరిష్టంగా 3 వేల గజాలకు డాక్యుమెంట్లపై ప్రస్తుతం అమలులో ఉన్న స్టాంపు డ్యూటీతో పాటు అదనంగా అపరాద రుసుం చెల్లించాలని తెలిపారు. దరఖాస్తుదారులు అక్టోబర్ చివరి నాటికి మీ– సేవ సెంటర్ ద్వారా దరఖాస్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.

వారబందీ పద్ధతిలోనైనా సాగు నీరివ్వాలి


పాలకవీడులో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబశివగౌడ్

పాలకవీడు : సాగర్ ఎడమ కాలువకు తక్షణమే సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేశగాని సాంబశివగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. సాగర్ ఆయకట్టులో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వరినార్లు పోసుకుని సాగుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొందరు బోర్లు, బావుల ఆధారంతో వరినాట్లు వేస్తున్నారని నాటిన పంటలకు విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పంటలు ఎండుతున్నాయన్నారు. తక్షణమే నీటిపారుదల శాఖ మంత్రి, అధికారులు సంప్రదింపులు జరిపి వారబందీ పద్ధతిలోనైనా నీటి విడుదల చేయాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, అధ్యక్షుడు బొల్లగాని సుబ్బుగౌడ్, మంద రవి, జిల్లా మహిళా కన్వీనర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని లారీ ఆఫీస్ సమీపంలో లారీని అపహరించిన ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను డీఎస్పీ ప్రకాష్ వెల్లడించారు. కుందురు రవీందర్‌రెడ్డి తన లారీని ఈ నెల 5న లారీ ఆఫీస్ వద్ద పార్కింగ్ చేశాడు. అదేరోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పట్టణంలోని హెచ్ఆర్ స్కూల్ సమీపంలో పోలీసులు ఓ లారీని గుర్తించారు. అక్కడకు వెళ్లి చూడగా సూర్యాపేటకు చెందిన దొంతగాని సాయి కుమార్, కోదాడకు చెందిన కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల సాయికిరణ్‌లు లారీతో పాటు ఉన్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విలాసవంతమైన జీవితం గడిపేందుకు టైర్లు విప్పి విక్రయించేందుకు లారీని దొంగలించినట్లు ఒప్పుకున్నారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన సీఐ రాము, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, సిబ్బంది సతీష్, యల్లారెడ్డిలను డీఎస్పీ అభినందించారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పాఠశాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బీసీఎస్ఎఫ్ నాయకులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలకు మార్గనిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల ముందే రాసలీలలు కొనసాగించారని, వీరిపై గతంలో ఫిర్యాదు చేయగా తాత్కలింగా డిప్యూటేషన్ ఇచ్చి, ఈ విద్యా సంవత్సరంలో అదే పాఠశాలకు కేటాయించడంతో మళ్లీ అదే తంతూ కొనసాగుతుందన్నారు. దీంతో గ్రామస్తులందరూ వీరి ప్రవర్తనపై విసుగుచెంది ఆర్జేడీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, విచారణ బృందం వస్తారన్న సమాచారంతో సదరు ఉపాధ్యాయులు విద్యార్థులను వేధించడం మొదలు పెట్టారని, నిజం చెబితే మీపై, మీ తల్లితండ్రులపై కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వావిళ్ల రమేష్‌గౌడ్, నవిల ఉపేందర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు, బాలునాయక్, సూరగని రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


మునగాల : సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

గరిడేపల్లి : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని కేవీకే శాస్త్రవేత్త సుగంధి అన్నారు. సోమవారం మండలంలోని గడ్డిపల్లిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో కేవీకే ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనిత, బషీరా, స్టాఫ్ నర్స్ సంధ్య, ఏఎన్ఎం ప్రమీల, ఆశా వర్కర్లు విద్యార్థినులు స్నేహ, అక్షిత, సింధూజ, హర్షిత తదితరులు ఉన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని వేపల సింగారంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ విజయలక్ష్మీతో కలిసి గర్భిణులకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, అవనిజ, ఏఎన్ఎం సావిత్రి, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని నర్సింహులగూడెంలో గల అంగన్‌వాడీ కేంద్రం –1లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ కొప్పు ప్రమీల, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీలత, హెచ్ఎం కత్తి గోపి, అంగన్‌వాడీ టీచర్లు సుజనారాణి, జయమ్మ, కరుణ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

రైతులకు కూరగాయల నారు పంపిణీ

గరిడేపల్లి : గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకేలో సోమవారం షెడ్యూల్ కులాల రైతులకు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ప్రొటీన్లలో పెంచిన నాణ్యమైన కూరగాయాల నారు, టమాట, వంగ, మిరప నారు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సరదర్భంగా కేవీకే శాస్త్రవేత్త లవకుమార్ మాట్లాడుతూ రైతులు కూరగాయాల సాగు చేసుకోవడం వలన అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. అనువైన భూమి ఉన్న వారు కొద్ది స్థలంలో కూరగాయాల సాగు చేసుకునేందుకు రైతులు దృష్టిని సారించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ నరేష్, కేవీకే సిబ్బంది కృష్ణ, శ్రీను, సతీష్‌లతో పాటు ఆత్మకూర్ ఎస్ మండలం పాతర్లపాహడ్, ఇస్తలపురం, కోటపహాడ్ రైతులు చెరుకు ఇంద్ర, వెలుగు మల్లయ్య, జానయ్య, రాజ్ ఉన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి


కోదాడరూరల్ : గుడిబండలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


హుజూర్‌నగర్ : గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిటైర్డు ఉద్యోగులు

కోదాడరూరల్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓరుగంటి రామకృష్ణారెడ్డి, పులి రాజారావు, గాయం వీరారెడ్డి, గొర్రెముచ్చు సిద్దు, ప్రసాద్‌రెడ్డి, ఎరగాని శేషుగౌడ్, పులి గామయ్య, వెంకయ్య, సైదులు, రఫీ ఉన్నారు.

మునగాల : ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రానికి, సాహితీ లోకానికి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గద్దర్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, ఎలక నరేందర్‌రెడ్డి, సీపీఐ నాయకుడు చినరాములు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతి ప్రజాకళలకు తీరని లోటని పలువురు రిటైర్డు ఉద్యోగులు అన్నారు. సోమవారం హుజూర్‌గర్‌లోని రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ధర్మూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎన్ రాజు, లక్ష్మయ్య, చంద్రశేఖర్, కేవీఎస్‌మూర్తి, మోహినుద్దీన్, చారి తదితరులు పాల్గొన్నారు.


మఠంపల్లిలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న అఖిల పక్ష నాయకులు

రంగస్థల కళాకారుల సంతాపం..

పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో రంగస్థల కళాకారులు గద్దర్ మృతికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో దొంతగాని సత్యనారాయణ, ధర్మూరి వెంకటేశ్వర్లు, జి.రాములు, డి.రామకృష్ణ ప్రసాద్, కొట్టు బాబు, జి.వెంకటేశ్వర్లు, కె.శ్రీను, దామోదరాచార్యులు, ఎ.రాములు, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు అంతోటి శ్రీరాములు, నాయకులు జాని, వెంకన్న, తిరపయ్య, మహేష్, ముత్యాలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో గద్దర్ చిత్రపటానికి సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీల నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, ధనుంజయనాయుడు, నవీన్‌కుమార్, నగేష్, సతీష్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, నాగార్జున, శ్రీను, లక్ష్మి, సత్యం, స్వప్న తదితరులు ఉన్నారు.


నేరేడుచర్లలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మునగాలలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్, సీపీఐ నాయకులు

దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్‌లో..

మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గద్దర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి, వెంకటకృష్ణ ఉన్నారు.

గద్దర్ మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో ర్యాలీ

మఠంపల్లి : ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సోమవారం మఠంపల్లిలో అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, టీజేఎస్ మండల అధ్యక్షుడు సొదాసోత్ భిక్షంనాయక్, సీపీఐ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి మాలోతు చందర్‌రావు, త్రివేణి, సుజాత, శైలజ, హైమవతి, నవ్య తదితరులు ఉన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని సోమవారం అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యఅగ్నిహోత్రి, మూలవిరాట్‌స్వామికి పంచసూక్త విధానంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర కుంకుమార్చనలు గావించారు. ప్రధాన ఆలయంలోని ముఖ మండపంలో నూతన పట్టు వస్త్రాలతో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్క పూజ, మాంగల్యధారణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాబాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

ఉన్నత ఉద్యోగాలే లక్ష్యం


కర్నె వంశి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్నె వెంకటేశ్వర్లు, నాగమణిలకు కూతురు హారిక, కుమారుడు వంశి. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదివిన వంశి ఖాజీపేటలో రైల్వేలో టెక్నీషియన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. ముందు ఇంకా మంచిగా చదివి డీఏఓ, డీఎస్పీ ఉద్యోగం సాధించడమే లక్ష్యం అని పేర్కొంటున్నాడు.

పంచాయతీ కార్మికుల రాస్తారోకో


హుజూర్‌నగర్‌లో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు


కోదాడరూరల్ : అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

హుజూర్‌నగర్ : పాలకుల కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలని సీఐటీయూ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు శీలవ శ్రీను, పి.హుస్సేన్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని అడ్డరోడ్డు సెంటర్‌లో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కార్మికుల సంఘం నాయకులు హసన్‌మియా, వెంకట్‌రెడ్డి, భూపాల్, నాగరాజు, సరిత, శ్రావణి, నాగరాజు, సూర్యనారాయణ, సైదులు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోదాడలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది. సోమవారం కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ముత్తయ్య, లింగయ్య, కొండలు, కరీం, రామారావు తదితరులు ఉన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులో పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ఎల్.నాగార్జున, ముత్తయ్య, చంద్రశేఖర్, భిక్షం, సాగర్ పాల్గొన్నారు.


మునగాలలో రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

చిలుకూరు : మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికులు చేసున్న సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మె చేపట్టి నెల రోజులలైన ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ జీపీ కార్మికులు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటి, షేక్ జాకీర్‌హుస్సేన్, తిరపయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన రిలే దీక్ష సోమవారం 33వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామాలు నెలరోజులుగా పారిశుద్ధ్యంతో కునారిల్లుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రస్‌మియా, కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటి రవి, మంగళపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం 33వ రోజూ కొనసాగింది. మల్లికార్జున్, వెంకటేశ్వర్లు ,భగవాన్, కోటయ్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.